# మొలీనా .... హనీఫ్లూట్

కథానిక — మహేశ్వర్

ఉదయభానుని లేత కిరణాల్లో తొలిస్నానం చేసే కన్నెమరియమ్మ కొండపై తురాయి చెట్లగుంపు లోంచి. తెల్లని శిఖరం కన్పిస్తూంటుంది.

హార్బరు ప్రక్కనుండి పాపిటివంటి సన్నని రోడ్డు, కొండపైనుండే గుడిని కలుపుతూంటుంది.

కన్నెమరియమ్మ క్రైస్తవ మతదేవత. అక్కడ అర్చకుడు, ఆరాధకుడు లేక ప్రీస్టు, జాయిస్—

జాయిస్ కి చక్కని పద్ధెనిమిదేళ్ళ వితంతు మేనగోడలుంటుంది. ఆమె మొలీనా!

మొగలిపూల సౌందర్యం మొలీనాది. కన్నె మరియమ్మ కొండమీద ఓ అపూర్వ దేవకన్యలా మెరసిపోతూంది!

ఆదివారాలు, ప్రార్థనలతోనూ బైబిలు పారాయణతోనూ గడిపేస్తుంది. సాధారణ దినాల్లో ఆమె కొండలోయలో స్నానంచేసి జుట్టు విరబోసుకుని తురాయి పువ్వులు కొల్లలు కొల్లలుగా కోసి విరజల్లుతుంది. కొండగుట్టలన్నీ గలగల్లాడేట్టుగా గానంచేస్తుంది.

హమేషా యెగిరే సంద్రపు కెరటల్లోని పొంగులూ, అస్తమించే సూర్యుని బంగారు రంగులూ, కళ్ళల్లో నింపేసుకుని పారవశ్యం చెందుతుంది అప్సరసాంగన: మొలీనా!

వృథాపోయే ఆచిన్నారి చిలిపినవ్వులు, అమాయకపు కళ్లు, చూసి జాలిపడతాడు జాయిస్.

తల్లికీ, తండ్రికీ, భర్తకీ, దూరమైన మొలీనాని ఏవిధంగా పోషించాలో జాయిస్ కి తెలీదు.

"మోలీ—ఈ కొండదిగి ఎప్పుడూ ఊళ్లో కెళ్ళవ్—నీ కిక్కడ వినూగ్గా లేదూ?" అన్నాడు.

"ఈ సముద్రం మరి పొంగడం మానేస్తే నా కిక్కడ నిజంగా తోచదు. అప్పుడే ఈ కొండ విడచిపోతాను" అంది.

ఇది ఏరకం వైరాగ్యమో జాయిస్ కి అంతు పట్టలేదు. ప్రకృతిని మోహిస్తూ మొలీనా ఎన్ని యుగాలైనా గడపగలదనే విశ్వాసం జాయిస్ కుంది.

ప్రకృతి మోహిని మొలీనా! అనేవాడు.

* * *

౨

తూర్పుతీరపు లేత మేఘాల్ని చీల్చుకుంటూ వచ్చే సన్నని సూర్యకిరణాలు తురాయి ఆకుల్ని ముద్దు పెట్టుకుంటున్నై. మంచుబొట్లు మెల్లి మెల్లిగా కరగ నారంభించినై.

అప్పటికప్పుడే స్నానధ్యానాధ్యాయాలు ముగించి అరుణ కిరణాలకి పోటీగా తన జుట్టు ఆరబెట్టుకుంటోంది- ఉషఃకాంత మొలీనా.

కొండప్రక్కనుండి హార్చరుకు పోయేదోడ్డు మీదుగా ఓ నవయువకుడు 'పిల్లింగర్ల' ప్రోగించుకుంటూ తన్మయత్వంలోపడి నడచిపోతున్నాడు.

ఆసన్నని స్వరం మొలీనా చెవినిపడ్డది. కొండంచున నిలబడి నలుమూలలా కలయజూచింది కాని

ఎవరూ కనబడలేదు. ప్రకృతిని మేలుకొల్పే ప్రయత్నంలోవున్న ఆగానాన్ని మైమరచి వింటోంది. మరి వినబడలేదు.

ఒరసగా అదేవేళకి అదేగానం, పదిరోజుల నుండి వింటోంది. ఆగానంకోసం రోజూ ఇదివరకన్న వేగంగా మేల్కొనేది. ఆ మురళీ ధ్వానానికిగాని సూర్యుడుదయించడని, నిముషాలు లెక్కపెట్టుకుంటూ కూర్చునేది.

తనను కునే స్వర్గం అంతా కన్నెమరియమ్మ కొండమీదే ఉంటూంటే, కొండక్రింద మరో స్వర్గాన్ని సృష్టింపబోయే ఆ మహానుభావుడెవడు? రేపు తప్పకుండా ఆచూకీ చేసి ఆ గంధర్వుణ్ణి తను ఆహ్వానించాలి-

ఒకొక్క మురళీ స్వరానికి ఒకొక్క సూర్యరేఖ పొడిచినట్టుగా కలకంటూ ఆరాత్రి నిద్రపోయింది.

"మంచు బిందువులు కరగటానికి కారణం సూర్యకిరణాలుకాదు. ఆ చల్లని మురళీస్వనాలు" అంటూ మొలీనా కొండంచులంట గెంతులేస్తోంది.

ఏమి గానమది, ఏమి ధ్యానమది?

గాంధర్వ గానమది, హాయ్ గానమది?

అంటూ పాడనారంభించింది. ఆ యక్షుడు ఒక్కసారి కన్నెత్తిచూచేడు. కళ్లు జిగేల్మన్నాయ్. దేవతాంగనలు సంచారంచేసే సమయమా? ఎన్నడూ కనబడని యీఅపురూప సౌందర్యరాసి లాఎగిరి వాలింది? ఈ తలంపులతో సర్వం మరచి మురళి ఆపేశాడు.

"మరొక్కసారి వాయించరూ?" అంది ...ృతం ఒలకబోసినట్టుగా.

ఆగాంధర్వుడు ఉలకనూలేదు పలకనూలేదు.

...ొక్కసారి నాకోసం వాయిస్తారా?"

"నీకోసం సూర్యుడుదయిస్తున్నాడు పద-!" అన్న జాయిస్ మాటలువిని నివ్వెరపోయింది. తనని కొండమీంచి క్రిందకి తోసేరాదూ? అనుకుంది.

అనుదినం సూర్యోదయం కాంతుల్లో కొత్త అందాలు వెతుక్కునే మొలీనా, ఆ మురళీరవం కోసం మేల్కొంటోంది. ఎంత తియ్యగా వాయిస్తాడు!

3

"మీరిక్కడేం చేస్తున్నారు?"

"హార్బరు కూలీలకు మేస్త్రీగా ఉంటున్నాను."

"అబద్ధం!"


ఈశ్వర్స
రత్నపురుష లేహ్యాం
శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

గనోక్వెల్
అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లోబడనికేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట; రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

కుముద
స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్టు, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. ఋతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అని గొప్ప మందులషాపులయందును దొరకును

ఈశ్వర ఫార్మసీ,
మద్రాసు.

"కాదు. నిజంగా చెప్తున్నాను."

"పోనీండి- ప్రకృతికి మేస్త్రీగా ఉంటారా?"

"ఎంత జీతమిస్తారు?"

"సూర్యోదయాస్తమయాల మధ్యనుండే అంద చందాలన్నీ అర్పిస్తాను!"

"మొలీనా!" అన్న జాయిస్ పిలుపు ఆ ప్రకృతిప్రియులకి అంతరాయం కలిగించింది.

మొలీనా వెళ్ళిపోయింది.

మళ్ళీ మురళి వాయించుకుంటున్నాడు-

మొలీనా తిరిగొచ్చింది.

"మీ మురళిలో అమృతం పోశారా?"

"మీ పెదవులకి తేనె పూసుకున్నారా?"

"మీరు పాట ఆపితే నే మాట్లాడలేను."

"పాడుతూ నే మాట్లాడలేను."

మొలీనా మౌనం.

ఇంకా ఆమురళి వాగుతునేవుంది. హార్బర్ పుంఖా తీవ్రంగా కూయ నారంభించింది. మళ్లా ఒస్తానంటూ వెళ్ళిపోయేడు హనీఫ్లూట్! (అతనికి మొలీనా పెట్టిన పేరది.)

౪

ఆదివారం ఉదయం 7 గంటలు. చర్చి నగారా మారుమ్రోగుతోంది. కన్నెమరియమ్మ కొండ కల కల్లాడుతోంది. చర్చిలో బారులుతీర్చి కూర్చున్నారు పెద్దలూ పిల్లలు, అన్నిజాతులవాళ్లూ.

ఆఖరి వరుసలో మొలీనా హనీఫ్లూట్లు కూర్చున్నారు. జరుగుతూన్న ప్రార్థనలూ, బోధనలూ వీళ్లిద్దరి చెవినీ పట్టంలేదు.

కిటికీరెక్కల, రంగుల అద్దాల్ని చీల్చుకుంటూ, సూర్యకిరణాలు, మొలీనా జుట్టును రంగుల్లో తడుపుతున్నాయ్. మొలీనా ప్రకృతిని ఎంతగా ఆరాధిస్తుందో ప్రకృతి సహితం మొలీనాని అంతగా సేవిస్తుంది.

ఆమె ధరించిన కేబేజి పువ్వుల సిల్కు ఫ్రాకును సహితం రంగుల్లో ముంచుతున్నాయ్- ఆ లేతకిరణాలు. 'హోలీ' మొలీనా! అన్నాడు మెల్లిగా హనీఫ్లూట్.

ఆ రంగు కిరణాలు తనమీదకూడా పడాలన్న ధ్యాసతో 'హనీ' ఆమెకి దగ్గరగా జరిగేడు. కాని తనకన్న ఆమే ఎక్కువరంగుల్లో లీనమైవుంది. ఇంకొదగ్గరగా ఆమె జుట్టుదగ్గరకి మొహంతిప్పాడు. ఆరంగులన్నీ తాగేద్దామని.

మొలీనా కొస్త వెనక్కివంగి అతని బుగ్గని ముద్దాడింది. హనీ ఆమె రంగుపెదవుల్ని మరింత గాఢంగా చుంబించేడు. ఆరంగుల ముద్దుల్లో చర్చినీ, ప్రార్థనల్నీ మరచిపోయేరు.

ఆదృశ్యం ఎవరి కళ్ళబడ్డా ఫరవాలేకపోయేది. మరియమ్మదేవత కిరుప్రక్కలా అమర్చిన నిలువుటద్దాల్లో వీరి ముద్దుమొహాల్ని చూచేడు. కాని రట్టూ రవ్వా చెయ్యలేదు- జాయిస్.

ఈనాడుకాదు, ఏనాడైనా మొలీనా ఆనందానిగ్గాని, సరదాలకిగాని అడ్డువెళ్ళడు: జాయిస్. ఆవిషయం మొలీనాకే తెలియదు.

౫

"మోలీ- ఇవాళ హనీ ఎందుకు రా[illegible] తెల్సా?"

"బహుశా పని ఎక్కువగా ఉండో అ[illegible]

"హనీ ఒస్తే నన్నోసారి కలియమని[illegible]

(తరువాయి 71 వ పేజీలో)

నేననినమాటలు వినేవరకు ఆమె గులాబి బుగ్గలు రక్తిమవహించేయి. ఆమెకళ్ళలో నీళ్లుతిరిగేయి. మంజులఅంది:

'కొలదికాలమునుంచీ నన్నిట్టిఆలోచనలు బాధపెడుతున్నాయి. మీరు తిరిగి నాలో విప్లవాన్ని లేపారు. మీరు నన్ను తప్పుపట్టకండి. నేను నా ఆత్మను చంపుకోడానికి యెన్నడూ ప్రయత్నించలేదు. కాని నా ఆత్మశక్తికి మించినదేదియో నన్ను జయించింది. ఈ జీవితములో తారసిలిన ప్రతివారూ నా శరీరాన్నే ఆశించారు. నా రూపసౌందర్యాన్ని ఆరాధించనివారులేరు. సంఘముయొక్క యీవిషయవాంఛకు నేను గురిఅయాను. సంఘమే నన్నీపరిస్థితికి యీడ్చిందని నేనుచెపితే మీరు నమ్మరు. ఆ మహాసముద్రములో లేచిన పొలఅలలో నేనుపడి దానితో గొనిపోబడి చివరకు యీస్థితికి విసరివేయబడ్డాను. నా ఆత్మకథవిన్నాక మీరు నాజీవితముయెడ జాలి జెందకపోరు.'

మంజుల నా జవాబుకొరకు యెదురుచూచింది. క్యాంపుకు వెంటనే వెళ్ళిపోవాలని తెలియజెప్పి నేను లేచాను. ద్వారమువద్ద మంజుల నాచేయి పట్టుగుంది. 'మీరు యిక యేవుద్యోగము చెయ్యనక్కరలేదు. నా సర్వస్వముతో నేను మీ అధీనమవుతాను. మీరు తప్పక వస్తారుకదూ?'

దారిపొడుగునా నేను మంజులగురించే ఆలోచించాను. మాగుడారము చేరినపైని—అక్కడ గొడవలోబడి ఆమెమాట మరచాను.

మంజులను నేను తిరిగి అప్పట్లో కలవలేదు. అవసరమయిన పనిమీద నేను ఆస్టేషనువదలి తిరిగి ఆనాడే వచ్చేను. ఆమరునాడు తిరిగి నేను క్యాంపు వదలి వెళ్ళిపోవాలని కెప్టెను నాతోచెప్పేడు. గుడారములకుబయట కెప్టెను నాతో చాలరాత్రివరకు మాట్లాడి వెళ్ళిపోయాడు. కొంతసేపు పోయినాక గుడారముకు మరలిపోవాలని నేను వెనుదిరిగేవరకు ఆవెన్నెట్లో మాలిని నాముందు బయలులో నిలబడి వుంది.

మాలిని తిరిగి నన్ను మంజులవద్దకు తీసుకుపోయింది. ఆరాత్రి నేను మంజులవల్ల ఆమెకథ విన్నాను. మంజులతండ్రి 'కెమిస్ట్రీ' ప్రొఫెసరు. ఆమె అతనికి వొకర్తె కుమార్తె. మంజుల చిన్నతనములోనే తల్లికి వెలిఆయింది. తండ్రి సంరక్షణలో మంజుల బాగా స్వేచ్ఛాజీవనానికి అలవాటుపడింది. స్త్రీ శ్రద్ధవహించవలసిన గృహజీవితముపై ఆమెకు బుద్ధిపోలేదు. పదునారుసంవత్సరముల వయస్సులో ఆమె ఇంటరు జూనియరుక్లాసు చదివేది. స్త్రీ స్వాతంత్ర్యము విషయములో ఆమెకు అప్పట్లో వుండే ఆలోచనల్ని మంజుల యిలా వెలిబుచ్చింది.

'స్త్రీ ఆమె వ్యక్తిత్వాన్ని చంపుకొని పురుషునికి బానిసఅవటము నేను సమ్మతింపను. స్వేచ్ఛాజీవనానికి నేను ఆశించాను. సనాతన హిందూ సంఘము స్త్రీకి వొసగిన చెరను నేను త్రోసిపుచ్చాను. నేటి, నాగరికతాలోకములో తిరుగుటకు నేను వెనుదీయలేదు.

అట్టిజీవనప్రవృత్తిలో మంజులకు ఆమెతండ్రి స్నేహితుడు—అతనికి శిష్యుడుకూడ ఆసటగా నిలచాడు. అతడు సీనియర్ బి.యస్.సి. క్లాసు చదివేవాడు. మంజుల అతని సాయముతో నేటి నాగరికతా జీవితానికి తయారయింది. కాలేజీ టెన్నిసు టోర్నమెంట్సులో మంజుల, అతడు పార్ట్నర్సుగా విజయముపొందారు.

'విద్యార్థి జీవితములో నేను స్త్రీ పురుష భేదములేకుండా చరించాను. అప్పటి నా అహ్లాంభావములో నేను స్త్రీ ప్రకృతి సిద్ధమగు స్వభావములను జయించానని అనుకున్నాను. కాని అవి అప్పటికి నాలో అణగివున్నాయని నేను తలచలేదు' అని మంజుల చెప్పింది.

మంజుల, ఆమె మాటలకు తార్కాణముగా ఆమె జీవితములో జరిగిన వొక సంఘటనను తెలిపింది. ఒకనాడు ఆమె తండ్రి గ్రామములో లేడు. మందిరములో ఆమె వొకర్తెవుంది. గ్లాసుఫేన్సుతో తయారయిన షెడ్డులో ఆమె కూర్చుని పుస్తకము చదువుతూంది. బయట శరత్కాలపు వెన్నెల. ద్వారముముందు, జుంభామాలతి విరియబూసింది, వసారాముందున్న 'నైటుక్వీను' వాసనలు ఆ ప్రదేశమంతటా వ్యాపించినై. అట్టి వాతావరణ పరిస్థితికి ఆమెలో కలిగిన అపూర్వభావనల్లో ఆమె మునిగివుంది. అట్టివేళలో మంజుల మిత్రుడు యెపుడు వచ్చాడో ఆమె భుజములంటి వెనుక నిలచున్నాడు. మంజులకై అతడు చాలదినములనుండి ప్రయత్నిస్తున్నాడు. అతని యీ ప్రయత్నము మంజులకు ఆనాడు ప్రస్ఫుటమయింది. వారిరువురిమధ్య జరిగిన అనేక సంఘటనలను మంజుల యీ దృష్టితో ఆమె మనోవీధిలో వీక్షించింది. అప్పట్లో జనించిన అభిప్రాయాల్ని ఆమె అసహాయత్వమును మంజుల యీ మాటల్లో చెప్పింది.

'ఆనాడు అతని స్పర్శ నాలో అపూర్వమైన సంచలాన్ని కలిగించింది. నాలో నిదురపోయిన కోరికలెన్నో రేకెత్తినై: నేనాతనిని యెదిరింపలేకపోయాను... నా అసహాయత్వమును తెలిసికొని అతడు నన్నువశపర్చుకున్నాడు. ఒకవేళలో పురుషుని సమక్షములో స్త్రీ యెంతటి అబలత్వమును అగబరస్తుందో ఆనాడు నాకు ప్రస్ఫుటమయింది.

ఇది జరిగినతర్వాత మంజుల జీవితప్రవృత్తిలో చాలమార్పులు కలిగాయి. మిత్రుని సమక్షములోనే యెప్పుడూ వుండడానికి ఆమె వాంఛించింది. రెండు నెలలు గడచేసరికి ఆమె గర్భము ధరించినట్లు గ్రహించింది. ఈ విషయము వెల్లడి అయేలోపుగానే మిత్రుణ్ణి ఆమె వివాహము చేసుకోమంది. కాని సనాతన చాంధసుడైన ఆమె మిత్రుని తండ్రి యీ వర్ణాంతర వివాహానికి వప్పుకోడని అతనికి, ఆమెకు కూడ తెలుసు.

ఆమె జీవితాన్ని సంఘము యెగతాళి చేస్తుందని తలచి వగచేది. ఆమె మిత్రుడు ద్రోహము చేస్తాడేమో అని వూహించి ఆమె యెంతో భీతిల్లేది. ఈ విపరీత భావనలమూలంగా ఆమెలో విప్లవము బయలుదేరింది. వారంలోగానే మంజుల ఆమె మిత్రుని ప్రోత్సాహించి అతనితో లేచిపోయింది.

ఆ కొత్త వూళ్లో వారు కాపురము పెట్టారు. అయిదు మాసములు గడిచాయి. ఒకనాటి సాయంత్రము అకస్మాత్తుగా మంజుల యీ వార్త వింది.

'నీ భర్త కారుక్రింద పడిపోయాడు. హాస్పిటల్లో వున్నాడు. అతడు బ్రతికే ఆశలేదని డాక్టరు అన్నారు.' మంజుల మనసు దారముతెగిన గాలిపడగలా చలించింది. హాస్పిటలు చేరేవరకు అతడు మరణించాడు. ఆమె దేహాన్ని యెవరో కారులోవేసి తీసుకుపోవడమే ఆమెకు తెలుసు.

మంజులకు తెలివి వచ్చేసరికి ఆమె విశాలమైన గదిలో పక్కపై పరుండివుంది. మందుసీసాలు సర్దుతూ అక్కడ వొక దాసివుంది. ఆమెవల్ల మంజుల తెలిసికొంది. ఆ గృహయజమాని వొక పెట్టుబడిదారు. చాల ధనవంతుడు. అతని కారుక్రిందనె ఆమె మిత్రుడు పడిపోవడము.

ఇది జరిగిన కొన్నాళ్ళకే మంజుల మృతిజెందిన శిశువును కన్నాది. ఆమె సంరక్షకునితో మంజుల ఆమెకు బంధువులెవరూలేరని చెప్పింది.

వారింటికో థియేట్రికల్ మేనేజరు వచ్చేవాడు. మంజుల పోషకుడు ఆ థియేటరుకు పెట్టుబడిదారు. ఆమె ఆశయాల్ని, నడవడికను గ్రహించిన అతడు మంజులను థియేటరుకు తీసుకుపోయేవాడు. అతని ప్రోత్సాహానికి థియేటరు వాతావరణము తోడయింది. అచిరకాలములోనే మంజుల నటి—నర్తకి కూడ.

అయితే పురుషుని యొక్క ఆధిపత్యముక్రింద స్త్రీ సంఘములో జీవితము వెళ్ళబుచ్చటము మంజుల

సహించలేదు. క్రొత్త జీవితమునకై ఆమె వెదుక సాగింది. తుదకు ఆమెతో చనువుగావున్న వో నటునితో ఆమె పయనమయింది.

రైల్లో మంజులను చూచిన వో యువకుడు ఆమెను వెంబడించాడు. మంజులను యేనాటినుంచో అతడు కనిపెడున్నాడు. అతనికి థియేటరులోనే పని. మంజుల గతజీవితము అతనికి తెలుసు. మంజులను అతడు బలవంతముగా చెరబట్టాడు.

మూడు రోజులవరకు మంజులకు ఆహారము లేదు. ఆమెచేతిలో పైసాకూడలేదు. నౌఖరు ఆమె పారిపోకండా కాపలాయిస్తున్నాడు. మంజుల అతనితో సంభాషణ చేసింది. ఆరోజుకు తినడానికి లేక అతని యజమాని యిస్తూన్న పదిరూకలకి యిట్టి సేవకావృత్తి చేస్తున్నాడని ఆమెవింది. నిస్పృహజెందిన ఆమెకు అప్పట్లో వొక ఆలోచన తట్టింది. నౌఖరుకు నచ్చజెప్పి చెరతప్పించుకొని మంజుల యీ విశాల ప్రపంచములో పడింది. ఆమె మొదట్లో రహస్యంగా వొక ఫ్లాటుమీద వుండేది. ఆ నౌకరు విటులకు ఆమెను యెరుకపరచేవాడు.

మంజుల కథ అంతావిన్నాక నేను అన్నాను.

'మానవశక్తికి మించిన విధిబలమే నీ జీవితములో యీ మార్పుకు మూలము.'

మంజుల నాకు యిలా జవాబు చెప్పింది.

'మీరు నాయెడ కనబరచే అనుతాపానికి నేను బద్ధురాలిని. సంఘము దృష్టిలో నేడు నా బ్రతుకు నీచమయినదే. కాని గృహదాస్యముపై రోసి స్వేచ్ఛాజీవనానికి ఆశించిన స్త్రీయొక్క అసహాయత్వమును అదనుగా తీసుకొని విషయవాంఛలకు ఆమెను బలిమిని చెరబట్టే పురుషుని అధికారానికి నేను యెన్నడూ జోహారు అనలేను. పురుషుని యీ అధికారాన్ని యెదిరించాలనే నేను మొదటినుంచీ ప్రయత్నించాను. నేను నా జీవితమును సమీక్షించినపుడు అట్టి ప్రయత్నములోనే నా బ్రతుకు నేడు యీ స్థితికి వచ్చిందని అనుకుంటాను. కొంతకాలము వరకు నా వుద్యోగాన్ని వదలిరావడానికి వీలులేదని చెప్పి నేను వెళ్లిపోవచ్చాను.

ఆ మరునాడు నేనా రేవు పట్టణము వదలిపెట్టాను.

ఆరునెలలతర్వాత నేనా స్టేషనుకు తిరిగివచ్చాను. బీచిదగ్గర ఆ మేడవద్దకు నేను వెళ్లి చూచేను. అప్పుడు అందులో యెవరూలేరు. అది మూసివేయబడివుంది. సంవత్సరము గడచిపోయింది. ఆ కాలములోనే నేను అనేక ప్రదేశాలు తిరిగాను. ఆఖరుసారి మేము సముద్రయానము చేస్తుండగా వొక


మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహమునిక్కాక నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తినికలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 1-12-0

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు మూలవ్యాధి మొదలగు వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 0-14-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాటలాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం- పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ప్రమాదము సంభవించింది. చిన్న పడవలో ప్రయాణము చేయడమే నాకు జ్ఞాపకముంది.

నేను తెలివివచ్చి చూచేసరికి వొక మిలిటరీ హాస్పిటల్లో వున్నాను. నా కుడికాలు మోకాలి వరకు తీసివేయబడివుంది. అయిదునిమిషాల్లో ఆ హాల్లోకి వొక నర్సువచ్చింది. నాఆతృతలో నేను ఆమెను యెన్నో విషయాలు అడుగుదామనుకున్నాను.

ఆమె నా బెడ్ వద్దకు వచ్చి నిలబడ్డది. నా ఆశ్చర్యానికి మేర లేదు.

'మాలినీ' అని నేను అనగలిగాను.

ఆమె చూపులతోనే నా బాధ నివారణ చేస్తూంది. మాలిని తర్వాత నాకు చెప్పింది. నేను వెళ్ళిపోయిన తర్వాత మంజుల నా రాకకొరకు వేచి వుంది ఆరోగ్యము చెడిపోగా ఆమె వొక సెనిటోరియముకు వెళ్ళిపోయింది. ఆమె సెనిటోరియములోనే చనిపోయింది. మంజుల ఆమె సమస్తమును మాలినికి అప్పగించి పోయింది.

మాలిని యీరీతిగా సంఘసేవకు పూనుకుంది.

హాస్పిటలునుండి నన్ను డిస్‌చార్జి చేసిననాడు మాలిని నాయెదుట ప్రత్యక్షమయింది. ఆనాడు ఆమె దాదివేషములో లేదు. ఆమెతో నన్ను రమ్మని కోరింది. అధికారులవద్దనుంచి ఆమె సెలవుపొందే వుంది.

'ఎక్కడికి వెళ్లాలి?' నేను అడిగాను.

'కళామందిరానికి. మంజుల ఆత్మశాంతికై మీరాపని చేసితీరాలి' అని మాలిని నాకు సమాధానము చెప్పింది.

మాలిని నన్ను తీసుకొని ప్రయాణముకట్టింది. ఆమె తిరిగి నన్ను ఆమేడలోకి తీసుకపోయింది.

బీచిదగ్గరవున్న ఆమేడలోనే యిపుడు మా వునికి. మాలినే నా సంరక్షకురాలు. ఆ మేడ కారిడరులో కూర్చునే నేనీ కథ వ్రాస్తున్నాను. ఎదురుగావున్న అంతులేని జలభాగాన్ని చూస్తూ నేను కాలము వెళ్ళబుచ్చుతున్నాను. మంజుల నా మనోవీధుల్లో చూస్తూవుంటుంది. ఆమె జీవితములోని వివిధఘట్టాలు స్మరణకువచ్చేవరకు అప్రయత్నంగానే నా కనుల నీరునిండుతుంది.

